వారికి, సదా సెకను యొక్క అధికారాన్ని స్మృతిలో ఉంచుకుని సమర్థ ఆత్మగా ఉండేవారికి, వ్యర్థసంకల్పాల ఆటను సమాప్తి చేసి విశ్వ కళ్యాణం చేసే శ్రేష్ఠ సేవాధారులకు, ఇటువంటి మహానాత్మలు నుండి కాబోయే దేవాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణుల ప్రపంచం - నిశ్చింత ..... 7-5-83

నిశ్చింతా చక్రవర్తిగా తయారుచేసేవారు సదా సుఖదాత శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు నిశ్చింతా చక్రవర్తి తన యొక్క మాస్టర్ నిశ్చింతాచక్రవర్తులతో కలుసుకోవటానికి వచ్చారు. ఇది సంగమయుగీ నిశ్చింతా చక్రవర్తుల యొక్క సభ చక్రవర్తిత్వంతోనే భవిష్య ప్రాలబ్ధం లభిస్తుంది. బాప్‌దాదా చూస్తున్నారు. పిల్లలందరూ నిశ్చింతా చక్రవర్తులు. సంకల్పంలో కూడా చింత అంటే దు:ఖం యొక్క అల రాకూడదు. అలా అయ్యారా? నిశ్చింతా చక్రవర్తులు సదా సుఖం యొక్క శయ్యపై సుఖమయ సంసారంలో స్వయాన్ని అనుభవం చేసుకుంటు న్నారా? బ్రాహ్మణుల ప్రపంచంలో లేదా బ్రాహ్మణజీవితంలో దు:ఖం యొక్క నామరూపాలు ఉండవు. ఎందుకంటే బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి వస్తువు లేదు. అప్రాప్తి దు:ఖానికి కారణం. ప్రాప్తి సుఖానికి సాధనం. సర్వప్రాప్తి స్వరూపులు అంటే సుఖస్వరూపులు. ఈవిధంగా సదా సుఖస్వరూపులుగా అయ్యారా? సుఖ సాధనాలు, సంబంధం మరియు సంపద ఇవే విశేషమైనవి అని ఆలోచిస్తున్నారా? అవినాశీ సుఖం మరియు సంబంధం లభించింది కదా! సంబంధంలో కూడా ఏదోఒక సంబంధం లోపం ఉంటే దు:ఖం వస్తుంది. బ్రాహ్మణ సంసారంలో సర్వ సంబంధాల తోడు అవినాశి. ఏ ఒక్క సంబంధం అయినా లోపం ఉందా? సర్వ సంబంధాలు అవినాశీగా ఉంటే దు:ఖం యొక్క అల ఎలా వస్తుంది? సంపదలో కూడా సర్వఖజానాలు లేదా సర్వ సంపదలలో శ్రేష్ఠ ఖజానా జ్ఞాన ఖజానా. దీని ద్వారా సర్వధనాలు స్వతహాగానే ప్రాప్తిస్తాయి. సంపద, సంబంధం అన్నీ లభిస్తే ఇక నిశ్చింత సంసారం, సదా సుఖసాగరుని పిల్లల నుండి యజమానులు అంటే చక్రవర్తులు. చక్రవర్తులుగా అయ్యారా లేక ఇప్పుడు అవ్వాలా? బాప్‌దాదా పిల్లల దు:ఖం యొక్క విషయాలు విని మరియు చూసి ఏమి ఆలోచిస్తున్నారు? సుఖసాగరుని పిల్లలు, నిశ్చింత చక్రవర్తులు, మరలా దు:ఖం యొక్క అలజడి ఎక్కడ నుండి వస్తుంది? అంటే తప్పక సుఖసాగరం యొక్క పరిధి నుండి బయటకి వెళ్ళినట్లే. ఏదో ఒక కృత్రిమమైన ఆకర్షణ లేదా నకిలీ రూపానికి ఆకర్షితం అయిపోతున్నారు. కల్పపూర్వపు స్మృతిచిహ్నా కథల రూపంలో చూపిస్తారు కదా? సీత ఆకర్షితం అయిపోతుంది మరియు మర్యాద అనే రేఖ నుండి అంటే సుఖసాగరం యొక్క పరిధి దాటింది. అప్పుడు ఎక్కడకు చేరుకుంది? శోకవాటికలోకి. పరిధిలో ఉంటే అడవిలో ఉన్నా కానీ సుఖంగా ఉండేది. త్యాగంలో కూడా భాగ్యం ఉండేది. గ్రుడ్డిగవ్వ లేకుండా చక్రవర్తిత్వం లభిస్తుంది. బికారీ జీవితంలో కూడా రాజా జీవితం. అలా అనుభవం ఉంది కదా? ప్రపంచానికి అతీతంగా మధువనం వస్తే ఏమి అనుభవం చేసుకుంటారు? చిన్న స్థానంలో కోనలోకి వచ్చారు కానీ వస్తూనే సత్యయుగీ స్వర్గం కంటే శ్రేష్ఠ ప్రపంచంలోకి వచ్చాం అని. అంటే అడవిలో కూడా సుఖాన్ని అనుభవం చేసుకుంటున్నారు కదా? ప్రపంచమే మారిపోయింది. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కదా? అలాగే బ్రాహ్మణ ఆత్మలు ఎక్కడ ఉన్నా కానీ దు:ఖం యొక్క వాయుమండలంలో కూడా కమలపుష్ప


Created by Universal Document Converter

సమానంగా ఉండాలి. దు:ఖానికి అతీతంగా నిశ్చింత చక్రవర్తులుగా ఉండాలి. తనువు యొక్క రోగం ద్వారా దు:ఖం లేదా మనస్సులో వ్యర్ధ అలజడి ద్వారా దు:ఖం, వినాశీ ధనం లేదు అనే దు:ఖం, స్వయం యొక్క బలహీన స్వభావ సంస్కారాలు లేదా ఇతరుల స్వభావ సంస్కారాల ద్వారా దు:ఖం యొక్క వాయుమండలం లేదా తరంగాల ద్వారా దు:ఖం, సంబంధ సంప్రదింపుల ఆధారంగా దు:ఖం తమవైపుకి లాగుతాయి. కానీ అతీతమైనవారు కదా! సంసారం మారిపోయింది అంటే సంస్కారం కూడా మారిపోవాలి. స్వభావం మారిపోయింది కాబట్టి సుఖమయ సంసారంలోని వారిగా అయ్యారు. బికారీగా అయిపోయారు అంటే దేహం అనే ఇల్లు కూడా మీది కాదు. బికారీగా అయిపోయారు కదా! కానీ బాబా యొక్క సర్వఖజానాలకు యజమానిగా కూడా అయ్యారు. స్వరాజ్యాధికారిగా కూడా అయ్యారు. ఇటువంటి నషా లేదా సంతోషం ఉంటుందా? వారినే అంటారు నిశ్చింత చక్రవర్తులు అని. అందరూ చక్రవర్తులే కూర్చున్నారు కదా? చక్రవర్తిత్వం బాగా నడుస్తుందా? రాజ్యకార్యకర్తలు అందరూ ఆజ్ఞలో నడుస్తున్నారా? ఏదీ కూడా చక్రవర్తులైన మిమ్మల్ని మోసం చేయటం లేదు కదా? అందరూ అలాగే అలాగే అని అంటున్నారా? మీ రాజ్యసభ పెట్టుకున్నారా? రాజులు సభ పెట్టుకుంటారు కదా అందరూ యధార్ధంగా పని చేస్తున్నారా లేదా అని. ఖజానాలతో భండారా నిండుగా ఉందా? మీ భండారా ఎంత నిండుగా ఉంది? అంటే సదా మహాదానిగా అయ్యి దానం ఇచ్చినా కానీ తరగని భండారా. పరిశీలించుకున్నారా? బ్రహ్మాకుమార్‌గా అయిపోయాము, యోగిగా అయిపోయాము అనే సోమరితనం యొక్క నషాలో పరిశీలన మర్చిపోలేదు కదా? సదా మీ రాజ్యాన్ని పరిశీలించుకోండి. అర్ధమయ్యిందా? పరిశీలించుకోవటం అయితే వస్తుంది కదా! ఎక్కువగా పాతవారు. అనుభవీల సంఘటన కదా! అనుభవీ అంటే శక్తి ఉన్నవారు. ఏ శక్తి? స్వరాజ్యం యొక్క శక్తి. అటువంటి శక్తి కలవారే కదా? ఈ రోజయితే ఇప్పుడొచ్చారు. పరిశీలన చేసుకోవటానికి మేము మంచి చక్రవర్తులనే సర్టిఫికెట్ తీసుకోవటానికి నామధారి రాజులా? లేక కార్యం చేసే రాజులా. ఏ సర్టిఫికెట్ తీసుకుని వెళ్తారు? ఇవన్నీ అద్దాల మహల్‌లో మీరు చూస్తారు. అర్థమయ్యిందా?

సదా సుఖ సంసారంలో ఉండేవారికి, నిశ్చింత చక్రవర్తులకి, సదా రాజ్యాధికారి సమర్ధ ఆత్మలకి, సదా సర్వ దు:ఖాల నుండి అతీతంగా సుఖదాత బాబాకి ప్రియంగా ఉండేవారికి, అనుభవీ శక్తి ఉన్న శ్రేష్టాత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణజీవితానికి శృంగారం - స్మృతి, వృత్తి మరియు దృష్టి యొక్కస్వచ్ఛత..... 9-5-83

స్వచ్ఛంగా, పవిత్రంగా, శ్రేష్టంగా లేదా పూజ్యులుగా తయారుచేసే పరమ పవిత్రుడైన అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా బ్రాహ్మణ పిల్లలందరి యొక్క శ్రేష్ట కర్మ యొక్క రేఖను చూస్తున్నారు. ఈ కర్మ రేఖ ద్వారానే వర్తమానం మరియు భవిష్య అదృష్టరేఖ గీయబడుతుంది. బ్రాహ్మణులందరి కర్మ రేఖ లేదా కర్మల కథ లేదా కర్మల ఖాతాను చూస్తున్నారు. భాగ్యవిధాత తండ్రి, కర్మలగుహ్యగతి జ్ఞాత అయిన తండ్రికి స్వయంగా వారసత్వానికి అధికారులైన పిల్లలు మరియు స్వయం విధాత

Created by Universal Document Converter